RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 73 | మంగళవారం 14 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## విద్యార్థుల్లో కులవివక్షను
# దూరం చేస్తున్నాం

యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యాభివృద్ధి

ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్

హైదరాబాద్



జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు
# బ్యాంకుగా చూశారు

- వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చాం
- మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2
- సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని ఈ నిర్ణయం
- సింగరేణిని బీఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకుంటున్నాయి
- గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు
- సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు'

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు.

2 లో..




ఇరాన్ హిట్‌లిస్ట్‌లో 13 మంది



# ప్రపంచ నేతలు.. ట్రంప్, నెతన్యాహు

ఇరాన్‌లో అతివాద వైఖరికి పేరుగాంచిన హమ్‌షహ్రీ పత్రిక ప్రచురించిన ఒక కథనం అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో పాటు మొత్తం 13 మంది విదేశీ రాజకీయ నాయకుల చిత్రాలను ఉంచి, వారిని ప్రతీకార లక్ష్యాలుగా పేర్కొంది. ఈ పరిణామం ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులను మరింత వేడెక్కించింది

2



జమ్మూకశ్మీర్ సీఎంపై రూ.100

# కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ నోటీసులు

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ (దీజీూ) లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం.కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, 'మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు.

2



ఆ ఆలయాల్లో కూడా అక్రమాలు..

# కేసీ వేణు గోపాల్ షాకింగ్ కామెంట్స్

## షాబాద్ ఘటనకు
# సీఎం రేవంత్ వైఫల్యమే కారణం

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఈరోజు(సోమవారం) నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ాx= పై అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హాజరై మాట్లాడారు. షాబాద్‌లో ఆరుగురి హత్య ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. రాజకీయాల కోసం పోలీసులను వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సైకోను అరెస్ట్ చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కాదు కదా అని ప్రశ్నించారు.

2






2

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల



అన్వేషనేత్రం

# పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారు

వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చాం

మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల–2

సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని ఈ నిర్ణయం

సింగరేణిని బీఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకుంటున్నాయి

గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు

సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు'

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



భద్రాద్రి, అన్వేషనేత్రం ప్రతినిధి

సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల–2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో 13 మంది ప్రపంచ నేతలు.. ట్రంప్, నెతన్యాహు, మెలోనీ..

అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్‌లో అతివాద వైఖరికి పేరుగాంచిన హమ్‌షహ్రీ పత్రిక ప్రచురించిన ఒక కథనం అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో పాటు మొత్తం 13 మంది విదేశీ రాజకీయ నాయకుల చిత్రాలను ఉంచి, వారిని ప్రతీకార లక్ష్యాలుగా పేర్కొంది. ఈ పరిణామం ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులను మరింత వేడెక్కించిందిఆ పత్రిక ప్రచురించిన రివేంజ్ లిస్ట్‌లో డొనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో పాటు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తదితరుల పేర్లు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం తప్పదనే సందేశంతో ఈ పోస్టర్‌ను ప్రచురించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం నేపథ్యంలో ఆయా దేశాల భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయని, దౌత్యపరంగా కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తా కథనాలు వచ్చాయి. మరోవైపు అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ జాబితా మరింత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. తనను హత్య చేసేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ట్రంప్ ఇప్పటికే పలుసార్లు ఆరోపించిన సంగతి తెలిసిందే.

## జమ్మూకశ్మీర్ సీఎంపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ నోటీసులు

అన్వేషనేత్రం ప్రతినిధి

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ (దీజీూ) లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం.కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, 'మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు. రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నగదు, మంత్రి పదవులు ఇస్తామని ఆశచూపారు. అలాగే తమ పార్టీలో జాయిన్ అయితే జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు' అని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు 'ఆపరేషన్ లోటస్' తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు (ఝుఎఎబ ఖుంష్టఎఅతీ జూశీశ్రీఊఅఎం). తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

## ఆ ఆలయాల్లో కూడా అక్రమాలు.. కేసీ వేణుగోపాల్ షాకింగ్ కామెంట్స్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. రామాలయ విరాళాల దొంగతనంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూూ) క్షమాపణలు చెప్పడం ఈ శతాబ్దపు అతిపెద్ద హాస్యాస్పదంగా ఉందని.. దీనికి బాధ్యులైన వారే ఇప్పుడు క్షమాపణలు కోరుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ తరహా విరాళాల అవకతవకలు కేవలం అయోధ్యకే పరిమితం కాలేదని, బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరిగినట్లు నివేదికలు వస్తున్నాయని తెలిపారు. ఈ భారీ విరాళాల కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు.

## షాబాద్ ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణం: హరీశ్‌రావు

నారాయణఖేడ్, అన్వేషనేత్రం ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఈరోజు(సోమవారం) నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ూ×= పై అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హాజరై మాట్లాడారు. షాబాద్‌లో ఆరుగురి హత్య ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. రాజకీయాల కోసం పోలీసులను వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు చిన్న పోస్టు పెడితే సాయంత్రానికి అరెస్ట్ చేస్తున్నారని.. సైకోను అరెస్ట్ చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కాదు కదా అని ప్రశ్నించారు. రేవంత్ హయాంలో ఆడపిల్లల తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి అన్నారు. షాబాద్ కిల్లర్‌ను రేవంత్ సన్నిహితుడే పోక్సో కేసు నుంచి కాపాడారని ఆరోపించారు. రేవంత్ సన్నిహితుడు పోలీసులకు రూ.20 లక్షల లంచం ఇచ్చి రాజ్‌కుమార్‌ను కాపాడారన్నారు. పోలీసులు రేపిస్ట్‌తో కలిసి మద్యం తాగారని మండిపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు ఆలస్యం చేస్తే బెయిల్‌పై వచ్చి హత్యలు చేశాడని ఫైర్ అయ్యారు. పోలీసులను ల్యాండ్ సెటిల్‌మెంట్లకు వాడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.



## శుభాంశు శుక్లాను యువత ఆదర్శంగా తీసుకోవాలి: సజ్జనార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, వ్యోమగామి శుభాంశు శుక్లాను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ (ఎఎసవతీఖఝఃస జూ ౫ఖుయుఝుఖుతీ) పిలుపునిచ్చారు. 41 ఏళ్ల విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుభాంశు శుక్లా రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకాన్ని సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడారు.

### శుభాంశు శుక్లా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు..

ూఇఅశీఎ–4 మిషన్‌లో పైలట్‌గా పాల్గొని శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ఆయన రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకంలో అంతరిక్ష యాత్రలో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పొందుపరిచారని తెలిపారు. శుభాంశు శుక్లా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని సీపీ సజ్జనార్ ఆకాంక్షించారు.

### యువత కోసం ఈ పుస్తకాన్ని రచించాను: శుభాంశు శుక్లా

అంతరిక్షం వరకు తన ప్రయాణం వెనుక ఉన్న అనుభవాలను దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు శుభాంశు శుక్లా తెలిపారు. హైదరాబాద్‌లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకుంటే ఎలాంటి లక్ష్యం అయినా సాధించవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శుభాంశు శుక్లా సమాధానాలు ఇచ్చారు. అంతరిక్ష యాత్రకు సంబంధించిన తన అనుభవాలను వారితో పంచుకున్నారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 ఫలితాలను (ు+ ూజు =వంబశ్రీం 2026) ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం:7/స్త్రవ.ఖజు్‌శీఅశ్రీఱఅవ.ఱఅ లో చూసుకోవచ్చని తెలిపారు. ఈ ఫలితాల్లో అభ్యర్థుల మార్కులు, అర్హత తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి.ఈ ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే ూ అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం దీజ అభ్యర్థులు 40.36 శాతం, జుఔ అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈసారి పరీక్షల్లో మహిళా అభ్యర్థులు పురుషుల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. పేపర్–×లో పరీక్ష రాసిన నలుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో ఇద్దరు అర్హత సాధించారు. పేపర్–×× (మ్యాథ్స్) విభాగంలో 32,555 మంది మహిళలు హాజరుకాగా 12,495 మంది అర్హత సాధించారు. అదే విభాగంలో 11,567 మంది పురుషులు హాజరుకాగా 5,488 మంది క్వాలిఫై అయ్యారు. ఆరుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో నలుగురు అర్హత సాధించడం విశేషం. అలాగే పేపర్–×× (సోషల్ స్టడీస్) విభాగంలో 23,008 మంది మహిళలు పరీక్ష రాయగా 5,009 మంది అర్హత సాధించారు. మహిళల ఉత్తీర్ణత శాతం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఉండటం గమనార్హం.

## చర్లపల్లి చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నల్లగొండ, జులై 13 (అన్వేషనేత్రం ప్రతినిధి) :

చర్లపల్లి: చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి వర్గం ఘన విజయం సాధించిన నేపథ్యంలో నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. సంఘం అధ్యక్షుడిగా ముషం రవి (తండ్రి: సాంబయ్య) బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిప్రోలు రమేష్ (తండ్రి: పుల్లయ్య), కటకం వెంకటేశ్వర్లు, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముషం రవి మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా సభ్యులతో పాటు చేనేత కార్మికులకు ప్రభుత్వం




అందించే సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో పారదర్శకంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం అభిమానులు, సంఘ సభ్యులు నూతన పాలకవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్, వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజుతో పాటు పలువురు సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం

# శ్రీ సంతోషి మాత దేవాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 13 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆరుద్ర నక్షత్రం,స్వామి వారి జన్మ దినము సందర్భముగా ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. భక్తులే స్వామి వారి గర్భ గుడిలోకి ప్రవేశించి అభిషేకం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామూహిక లలితా సహస్రనామ పారాయణ ము నిర్వహించి, అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా, అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, దేవరశెట్టి సోమయ్య, తాళ్లపల్లి రామయ్య, మహంకాళి ఉపేందర్,జే.శశిధర్ న్యాయవాది కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, కొల్లూరు రత్నమాల, నూక ముత్యాలమ్మ, మహంకాళి కవిత, బచ్చు నీరజ, సువర్ణ,రేణుక,శ్రీదేవి,మాధవి,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ.. పూసర్ల రజనీకాంత్ వర్ధంతి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :13 ( అన్వేషనేత్రం ):**

హైకోర్టు న్యాయవాది పూసర్ల రజినీకాంత్ 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు లో సోమవారం 55 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన ఆత్మీయ స్నేహితుడు రజినీకాంత్ చిత్రపటానికి సాజిద్ ఖాన్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజినీకాంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

# చర్లపల్లి చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**నల్లగొండ, జులై 13 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

చర్లపల్లి: చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి వర్గం ఘన విజయం సాధించిన నేపథ్యంలో నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. సంఘం అధ్యక్షుడిగా ముషం రవి (తండ్రి: సాంబయ్య) బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిప్రోలు రమేష్ (తండ్రి: పుల్లయ్య), కటకం వెంకటేశ్వర్లు, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముషం రవి మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా సభ్యులతో పాటు చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో పారదర్శకంగా పనిచేస్తానని




పేర్కొన్నారు. అనంతరం అభిమానులు, సంఘ సభ్యులు నూతన పాలకవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్, వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజుతో పాటు పలువురు సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదుల స్వీకరణ

## బాధితులకు సత్వర న్యాయం చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం



**నల్లగొండ, జులై 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార దినంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధి నుంచి వచ్చిన 28 మంది బాధితులు భూ తగాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, పౌర వివాదాలు, కేసుల దర్యాప్తు పురోగతికి సంబంధించిన అంశాలపై తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదుదారుల వాదనలు ఓర్పుగా విన్న ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిర్దిష్ట గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వినతిపై పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార దినాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఎస్పీ హెచ్చరించారు.

# ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శివ చరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.... తల్లి స్థాయి ఉన్న ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు...




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :13( అన్వేషనేత్రం):**

సూర్యాపేట టౌన్ యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ల ఒకరిగా ఎన్నికైన ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు శివ చరణ్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని శ్రీకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లి సమాన స్థాయి ఉన్న ఈశ్వరమ్మ విచక్షణారహితంగా వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఒకరిద్దరు అగ్ర కులాల వ్యక్తుల మూలంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకన అయ్యే అవకాశం ఉందన్నారు. రెడ్డి సామాజిక వర్గం సైతం తలదించుకునేలా శివ చరణ్ రెడ్డి మాట్లాడాలని ఆరోపించారు. యాదవులు ఎప్పుడు సమాజంలో సామాజిక న్యాయం పాటించే విధంగా ప్రవర్తిస్తారని ఎక్కడ తక్కువ స్థాయి విమర్శలు చేయలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పాత్ర కీలక మన్నారు. శివ చరణ్ రెడ్డి నా వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుల అహంకారంతో మాట్లాడిన శివశరణ్ ఈశ్వరమ్మకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్ ప్రధాన కార్యదర్శి తూము వెంకట యాదవ్ మాజీ పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు రాము యాదవ్ మాజీ ఎంపీపీ బడుగు శ్రీనివాస్ యాదవ్ కోడి లింగయ్య యాదవ్ మేకల శ్రీనివాస్ యాదవ్ గుండెబోయిన రమేష్ యాదవ్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బుడియా మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు వేల్పుల లింగయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్ వెంకట్ యాదవ్ దాసరి వెంకన్న యాదవ్ బడుగు సైదులు యాదవ్ వేల్పుల ఆరాల రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రూ.339 కోట్లతో ధరూర్‌లో రహదారుల అభివృద్ధికి శ్రీకారం

**నల్లగొండ,జూలై 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

గద్వాల నియోజకవర్గంలోని ధరూర్‌లో రూ.339.39 కోట్ల వ్యయంతో మిశ్రిత వార్షిక భృతి (హ్యామ్) విధానంలో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో



అత్యున్నత ప్రమాణాలతో రహదారులను నిర్మించి దేశానికే ఆదర్శంగా నిలవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అందలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతోందని, ఇదే మద్దతుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



# రహదారుల రూపురేఖలు మారనున్నాయి.. రూ.773 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

## మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై మంత్రుల సమీక్ష : కోమటిరెడ్డి, జూపల్లి

**నల్లగొండ, జులై 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

తెలంగాణలో ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగం పెంచింది. ఈ క్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి





వెంకట్ రెడ్డి పలు కీలక రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో రూ.76 కోట్లతో నిర్మించనున్న రైల్వే పైవంతెనకు శంకుస్థాపన చేసిన మంత్రి, అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో రూ.358.18 కోట్లతో 210.10 కిలోమీటర్ల మేర చేపట్టనున్న 11 రహదారి ప్రాజెక్టులు, వంగపల్లిలో రూ.339.59 కోట్లతో 109.30 కిలోమీటర్ల పొడవున అమలు చేయనున్న ఏడు రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం కలగనుంది. అనంతరం మహబూబ్‌నగర్‌కు చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తర్వాత ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న పనుల పురోగతి, రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నియామక ప్రకటన తేదీనే ప్రాతిపదికగా పాత పెన్షన్ అమలు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులకూ అవకాశం కల్పించాలని టీఆర్టీఎఫ్ విజ్ఞప్తి

**నల్లగొండ, జూలై 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

సెప్టెంబర్ 1కు ముందు నియామక ప్రకటన వెలువడి, అనంతరం ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్--53 జారీ చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ పేర్కొంది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నియామక ప్రక్రియ ద్వారా ఎంపికైన తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా ఇదే ప్రమాణాన్ని వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల స్ఫూర్తితో 2004 సెప్టెంబర్ 1కు ముందు నియామక ప్రక్రియ ప్రారంభమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మనగోటి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అలాగే, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కొత్త





పెన్షన్ విధానంపై ఉద్యోగులు చేపడుతున్న ఆందోళనలను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# వైపరీత్యానికి తోడైన వైఫల్యం



పశ్చిమ కనుమల్లో దాదాపు 56 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతం. ఈ విస్తీర్ణం దాదాపు ఆరు రాష్ట్రాలకు విస్తరించింది. ఇందులో కేరళ లోని 9993.7 చదరపు కిలోమీటర్లు, మహారాష్ట్రలోని 17,340, కర్ణాటకలోని 20,668, తమిళనాడులోని 6914, గోవాలోని 1461, గుజరాత్‌లోని 449 చదరపు కిలోమీటర్లు పర్యావరణ సున్నిత ప్రాంతం పరిధిలోకి వస్తాయి. ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలే. రోడ్లు, రైల్వేనిర్మాణాలు, వంతెనలు ఇలా ఎలాంటి అభివృద్ధి ప్రాజెక్టులు నిర్మించాలనుకున్నా ముందుగా భౌగోళిక పరిస్థితుల పరిశీలనతోపాటు పర్యావరణానికి నష్టం జరగకుండా, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా పక్కా ప్రణాళికలు రూపొందించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో జులై 7న వాయనాడ్ జిల్లాలో కుండపోత వర్షాలకు కొండచరియలు విరిగిపడి మరోసారి ఘోర ప్రమాదం సంభవించింది. మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద వాయనాడ్ కోజికోడ్ సొరంగ మార్గ నిర్మాణ స్థలంలో బురద, భారీ బండరాళ్లు విరిగిపడటంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు గల్లంతయ్యారు. ప్రస్తుతం ఆ శిథిలాలను తొలగించే పనులు జరుగుతున్నాయి. మెప్పాడి పంచాయతీ సముద్ర మట్టానికి సుమారు 7000 అడుగుల ఎత్తులో ఉంటుంది. తీవ్రమైన వాతావరణ మార్పుల ఆధారిత విపత్తులను తరచుగా ఎదుర్కొంటోంది. 2018లో భారీ వర్షాలకు మెప్పాడిలోని పుతుమల ప్రాంతం లో భారీగా కొండచరియలు విరిగిపడి 15మంది ప్రాణాలు కోల్పోగా, కేరళ రాష్ట్రం మొత్తం మీద 483 మంది మృతి చెందారు. అలాగే 2024 జులై 30న వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి దాదాపు 373మంది ప్రాణాలు కోల్పోయారు. ఓ అందమైన అధ్యాయం భౌగోళికంగా ఇంత ప్రమాదకరమైన ప్రాంతంలో కోజికోడ్ నుండి వాయనాడ్ (మెప్పాడి)వరకు దాదాపు రూ. 2100 కోట్ల వ్యయంతో 8.73 కి.మీ పొడవైన సొరంగం మార్గం నిర్మిస్తుండడం పర్యావరణవేత్తలకు మింగుడు పడడం లేదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు తరచుగా ఉండే ఈ ప్రాంతంలో ఈ సొరంగ మార్గ నిర్మాణాన్ని ముందునుండీ పర్యావరణవేత్తలు వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును సమర్థించింది. వాయనాడ్ ప్రజలకు అత్యవసర వైద్యం కోసం లేదా ఇతర అవసరాలకోసం కోజికోడ్ వంటి నగరాలకు వెళ్లాలంటే చాలా కష్టమవుతోందని, అందువల్లనే వేగంగా ప్రయాణించడానికి వీలుగా రోడ్డు సొరంగాల నిర్మాణాలను చేపట్టినట్టు వెల్లడించింది. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ మంజూరు చేసిన అనుమతిని సవాలు చేస్తూ వాయనాడ్ ప్రకృతి సంరక్షణ సమితితో సహా ఇతర పిటిషన్ దారులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా నిపుణుల కమిటీలు అన్నీ పరిశీలించాకే అనుమతులు వచ్చాయని, కాబట్టి జాతీయ ప్రాముఖ్యతగల ఈ ప్రాజెక్టును తాము ఆపలేమని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. పాలిటిక్స్‌కు పద్ధతి నేర్పుతున్న దళపతి ూాఒజవతీఅంవఎవత్ అయితే ఇతర భారీ విపత్తుల మాదిరిగానే ఇది కూడా అనేక వైఫల్యాల వల్లనే సంభవించినట్టు కనిపిస్తోంది. కొంకణ్ రైల్వేస్ కాంట్రాక్టర్ తరఫున ఈ సొరంగ నిర్మాణ పనులు చేస్తున్న ప్రైవేట్ కంపెనీ నిర్లక్ష్యం వల్లనే ఈసారి ప్రమాదం జరిగిందని కేరళ ప్రజా పనుల శాఖ వేలెత్తి చూపిస్తోంది. సొరంగం తవ్వకాలలో వచ్చిన మట్టిని, వ్యర్థాలను వర్షాలు కురిసే లోగా తొలగించాలని జూన్ 20 వరకు గడువు నిర్ణయించినా సదరు కంపెనీ పట్టించుకోలేదని ఆరోపించింది. దీనిపై విచారణ జరిపి కాంట్రాక్ట్ సంస్థ నిర్లక్ష్యమే ప్రమాదానికి దారి తీసిందని స్పష్టం చేసింది. అయితే కంపెనీ పాత పద్ధతుల ప్రకారం ఆ ప్రాంతంలో కురిసే వర్షపాతం, కొండచరియలు విరిగిపడడం వల్ల భూమి ఎంతవరకు కోతకు గురవుతుందో ఇవన్నీ వివరాలను సేకరించినా ప్రమాదం తప్పలేదు. మట్టి, రాళ్లు, వంటి శిథిలాలు హిమపాతం మాదిరిగా వేగంగా కిందికి జారిపడుతున్నట్టు సెక్యూరిటీ కెమెరా దృశ్యాలు కనిపించాయి. అయితే భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతంలోని బురద చరియ కారణంగానే శిథిలాలు కిందకు జారి పడ్డాయా? అది వర్షం వల్లనా లేక భూకంపం వల్లనా అనేది భూగర్భశాస్త్ర నిపుణులు భూస్వరూప పరిశోధన (జియోమార్ఫొలాజికల్ ప్రోబ్) వల్లనే తెలుస్తుంది. ప్రాథమికంగా పరిశీలిస్తే కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ ఈ పనిని సమర్థవంతంగా నిర్వహించలేకపోయిందని చెప్పవచ్చు. 2024లో జరిగిన విపత్తుకు ముందు ఆ ప్రాంతంలో ఎలాంటి వాతావరణ మార్పులు ఉన్నాయో, సరిగ్గా అలాంటి మార్పులే ఇప్పుడు కూడా జరిగాయని స్పష్టమవుతోంది. తెలంగాణ వార్తలు వాయనాడ్ ప్రాంతం చాలా సున్నితమైన జీవావరణాన్ని కలిగి ఉంది. కాబట్టి అక్కడ రోడ్లు, భవనాలు, వంతెనలు, తదితర ఎలాంటి నిర్మాణాలు అభివృద్ధి పేరుతో చేపట్టాలన్నా పర్యావరణానికి హాని కలగనీయరాదు. అలాగే భవిష్యత్తులో కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఏదైనా ప్రాజెక్టు నిర్మించేటప్పుడు ప్రకృతికి అంతకంటే ఎక్కువ బలం, రక్షణ ఇచ్చేలా పక్కా ప్రణాళిక ఉండాలి. ఆ ప్రణాళికను ఎక్కడా రాజీపడకుండా పకడ్బందీగా అమలు చేయాలి. లోపాలపై విచారణ జరుపుతున్నప్పుడు ప్రాజెక్టుల వల్ల కలిగే సామాజిక, పర్యావరణ నష్టాలను ప్రభుత్వం సమీక్షించాలి.

## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

**ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.







ఈరోజు

కొండాదంపతుల ఆదేశానుసారం, గోపాల నవీన్ రాజు అన్న గారి ఆధ్వర్యంలో 37వ డివిజన్ లోని 218వ బూతులో ఓటరు జాబితా లిప్రత్యేక సమగ్ర సవరణ ా×=పత్రములను ఇంటింటికి చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ (దీూడదీూ)218వ బూత్ లెవెల్ ఏజెంట్ పాలుగొనడం జరిగింది.

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్ పర్సన్కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు

రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టాం
ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్





స్కూల్స్ ఏర్పాటు చేశాం
విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్కూల్ లోనే అందిస్తున్నాం
విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాం
కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంఖ్యను పెంచుతున్నాం
రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నాం
రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించాం
ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నాం
ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలి



# రైతుల కోసం బ్యారేజీల పునరుద్ధరణ వేగవంతం

కమీషన్ల కోసమే కాళేశ్వరం డిజైన్లు మార్చారు..
కాళేశ్వరం వల్ల కొత్తగా ఒక్క ఎకరాకూ శాశ్వత సాగునీరు అందలేదు.





ఐఐటీ బాంబే నిపుణులతో సమగ్ర పరీక్షలు ఈ నెలాఖరుకు పూర్తి.
ఆగస్టు చివరి నుంచి అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ పునరుద్ధరణ పనులు ప్రారంభం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# తుంగతుర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మందుల సామేలు గారి తేది:14.07.2026 మంగళ వారం నాటి పర్యటన కార్యక్రమ వివరాలు:

శాసన సభ్యులు గారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రింది మండల కేంద్రాలలో జరిగే జన్మదిన వేడుకలలో పాల్గొంటారు.

1. ఉదయం 10.30 గంటలకు మోత్కూర్ మండల కేంద్రంలో..
2. ఉదయం 11.30 గంటలకు అడ్డ గూడూర్ మండల కేంద్రంలో..
3. మధ్యాహ్నం 12.30 గంటలకు శాలిగౌరారం మండల కేంద్రంలో...
4. మధ్యాహ్నం 1.30 గంటలకు జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో...
5. మధ్యాహ్నం 2.30 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తిరుమలగిరి యందు పాల్గొంటారు.




ఇట్టి పర్యటన కార్యక్రమాలకు , గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ూజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ ,చీూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీూ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు శాఖ గ్రంధాలయం చైర్మన్ లు,,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొన వలసిందిగా కోరడమైనది.




తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలన్న గారికి హృదయపూర్వకమైన (జూలై 14 )జన్మదిన శుభాకాంక్షలు

# తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలి

## సూర్యాపేట 2003 డీఎస్సీ ఓ పి ఎస్ పోరాట సమితి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 13 ( అన్వేషనేత్రం): తెలంగాణ రాష్ట్రంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని సూర్యాపేట ఓపిఎస్ పోరాట సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఓపీఎస్ ను అమలుచేసి వాగ్దానాన్ని నిలబెట్టారని తెలంగాణలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఉపాధ్యాయులకు భరోసా కల్పించేలా సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని





వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒకటే నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ మెంట్ జరిగిందని ఓ పి ఎస్ అనేది మా హక్కు మా భవిష్యత్తు అని మాకు ఉద్యోగ భద్రతను కల్పిస్తుందని తెలిపారు. 2003 నవంబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి 2005 నవంబర్ లో నియామకం చేయటం వల్ల అప్పటి ప్రభుత్వ పరిపాలన విధానం వలన తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. కార్యక్రమంలో 2003 డిఎస్సి ఓపిఎస్ పోరాట సమితి నాయకులు మామిడి శ్రీను, ఎం, యాదగిరి, వీరబోయిన వెంకటేశ్వర్లు, వై, అమరేందర్, టి, వెంకన్న, బి, శ్రీనివాస్ చారి, ఎండి వసివుల్లా, ఎం, శ్రీధర్ రెడ్డి, రాంప్రసాద్, ఆర్, రామచంద్రయ్య, ఎస్, రాములు, సింహాద్రి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ పై కలెక్టర్‌కు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

## కాంగ్రెస్ ప్రచారానికి సహకరిస్తున్నారని ఆరోపణ

నల్లగొండ, జులై 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

41వ డివిజన్‌లో బూత్ లెవల్ అధికారి (బిఎల్ఓ )గా విధులు నిర్వహిస్తున్న ఆరాల జానకమ్మపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.
బీఆర్ఎస్ నాయకులు కంచనపల్లి రవీందర్‌రావు, కన్నారావు, మామిండ్ల శ్రీను తదితరులు కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో.. జానకమ్మ తన సెల్‌ఫోన్ వాట్సాప్ స్టేటస్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఫొటోతో ఉన్న కరపత్రాన్ని ఉంచి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల విధుల్లో ఉన్న అధికారి ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఆమె కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.








తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణ పూర్తిచేసుకున్న మొదటి బ్యాచ్‌కు చెందిన 90 మంది యువతీయువకులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు అభినందించి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే గారు సొంత డబ్బులతో తమకు నైపుణ్య శిక్షణ అందించారని అభ్యర్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# 96,81,855 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ ప్రారంభం

## రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







పిల్లల్లో నులిపురుగుల (నట్టలు) సమస్యను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ స్కూల్ పిల్లలకు మంత్రి ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారుఅనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ సమస్యల కారణంగా చదువుపై పిల్లల శ్రద్ధ తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. నులిపురుగులు బయటకు కనిపించకపోయినా పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, అందుకే ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ మాత్ర వల్ల నులి పురుగుల సమస్య తొలగిపోయి పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి బాగా అందుతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం కూడా మెరుగుపడుతాయని వివరించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మాత్రలు వేయడంతోనే ముగిసిపోదని మంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన తాగునీరు ఉపయోగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం వంటి మంచి అలవాట్లపై కూడా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. విద్యాశాఖ, మహిళా–శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 96,81,855 మంది చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు ఏ కారణంతోనైనా మాత్ర వేయించుకోలేకపోయిన పిల్లలకు జూలై 20న మాప్–అప్ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగెందర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు

తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయుష్ శాఖ పనితీరు, నిజామియా టిబ్బీ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, నిర్మాణ పనులు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ రాష్ట్రంలో యునాని వైద్య సేవలకు ప్రతిష్ఠాత్మక సంస్థలని మంత్రి పేర్కొన్నారు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. హాస్పిటల్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పనులను



వేగవంతం చేయాలని టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్‌ను మంత్రి ఆదేశించారు. వచ్చే జనవరి నాటికి నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. హాస్పిటల్‌లో డాక్టర్లు, టీచింగ్ ఫాకల్టీ, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల వైద్య సేవలు, విద్యా కార్యకలాపాలపై ప్రభావం పడకుండా వెంటనే ఖాళీల భర్తీకి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి మంత్రి



సూచించారు. యునాని డిస్పెన్సరీలు, హాస్పిటల్స్‌లో అవసరమైన మందులు, పరికరాలు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ.. ఆయుష్‌లో గతేడాది 138 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడంతో, డాక్టర్ల కొరత తీరిందన్నారు. నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ వారసత్వ భవనాల పునరుద్ధరణ, కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.52.50 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వివరించారు. అవసరమైన యునాని మందుల కొనుగోలు, పంపిణీ కూడా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కూడా మంత్రి ఆరా తీశారు. రాష్ట్ర స్థాయి యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనను వేగవంతం చేయాలని సూచించారు. మౌలాలిలోని ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ భవనానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, అక్కడ యునాని వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, నిజామియా టిబ్బీ హాస్పిటల్ సూపరింటెండెంట్, శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# తన జీతంతో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ -- 90 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

**తొర్రూరు:**



రాజకీయాల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇస్తూ, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తూ ముందుకు సాగుతున్న పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రజాప్రతినిధిగా లభిస్తున్న తన జీతాన్ని ప్రజల సంక్షేమానికి వినియోగిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో స్వంత నిధుల ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి యువత నుంచి విశేష స్పందన లభించగా, తొలి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 90 మంది విద్యార్థిని, విద్యార్థులకు తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. విద్యే యువతకు అతిపెద్ద ఆస్తి, నైపుణ్యమే భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి, ప్రతి ఉద్యోగార్థికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శిక్షణకు దూరమవుతున్న యువతకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో తన జీతంలో నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి యువకుడు, యువతి ఉద్యోగాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రైవేట్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను యువత తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. యువత సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని, విద్య, నైపుణ్యం, ఉపాధి అనే మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, ఎక్కువ మంది యువతకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే కార్యక్రమాలకు తన వంతు బాధ్యతగా కృషి చేయడం యశస్విని రెడ్డి ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి రూపాయిని తిరిగి ప్రజల అభ్యున్నతికే వినియోగించాలనే సంకల్పంతో తన జీతాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు. సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉచితంగా నాణ్యమైన కంప్యూటర్ శిక్షణ అందించడం తమ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ శిక్షణతో ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వర్ రావు, కౌన్సిలర్ పార్టీ సీనియర్ నాయకులు బాపు రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, చిత్తలూరి శ్రీనివాస్, పట్టణ యువజన అధ్యక్షులు మహేష్ యాదవ్, మహబూబ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శిక్షణ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థుల, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఒక యుద్ధం లాంటిింది, అందరూ సైనికుల్లా పని చేయాలి-తెలంగాణ సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల గద్దర్



**నకిరేకల్ నియోజకవర్గం :-**

నార్కెట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బింగి మహేష్ జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..







**నకిరేకల్ నియోజకవర్గం :-**

మహాశివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్

**జగ్గారెడ్డి కామెంట్స్**



బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరం

పదేళ్లు రాష్ట్రంలో దీ=ూ, కేంద్రంలో దీఫూ కలిసి సంసారం చేశాయి

పదేళ్లు మీకు రాజకీయ సంబంధాలు ఉన్నాయికేంద్ర జలవనరుల శాఖ మీ దగ్గరే ఉంది హరీష్ రావుకి పట్టిన రోగమే..బండి సంజయ్ కి పట్టింది

డ్యామ్ సేఫ్టీ అధికారులతో సీఎం, ప్రతిపక్షాలతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయండిఅప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై నిజానిజాలు ఎంటో బయట పడతాయిఅవగాహన లేకుండానే బండి సంజయ్ కేంద్ర మంత్రి అయిపోయారు ప్రధాని మోడీ మీకు ట్రైనింగ్ ఇవ్వకుండా మంత్రి పదవి ఇచ్చారు

### తుంగతుర్తి ఎపిసోడ్ పై ఈ రోజు పీసీసీకి ఇవ్వాల్సిన నివేదిక పోస్ట్ పోన్

### ఈ నెల 18 లేదా 20 తేదీ లోపు పీసీసీకి నివేదిక అందజేస్తామన్న జగ్గారెడ్డి

**జగ్గారెడ్డి కామెంట్స్**

తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయ వ్యవహారాలపై రెండ్రోజుల పాటు అభిప్రాయాలు తీసుకున్నాంఈ రోజు సాయంత్రం తుంగతుర్తి నివేదికని పీసీసీకి ఇవ్వాలని అనుకున్నాంకానీ ఇంఛార్జ్ మంత్రి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ల అభిప్రాయలు తీసుకోవాలివారి అభిప్రాయాలు తీసుకోవడానికి కొంచెం టైం పడుతుందిఅందరూ కలిసి సమన్వయంతో కలిసి పని చేసేలా నిర్ణయం తీసుకుంటాంవచ్చే ఎన్నికల్లోనూ తుంగతుర్తిలో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తాం



### సర్ ప్రక్రియ వేగవంతం కోసం బిఎల్ఏ లకు, నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి, నిర్మల

ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) అనేది ఒక యుద్ధం లాంటిదని, దీన్ని ఎదుర్కునేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుని లాగా పోరాడాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ అన్నారు. సోమవారం







సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ , ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమగ్ర సవరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిఎల్వో లు మీ దగ్గరకు రాకున్నా మీరే వెళ్లాలని బిఎల్ఏ లు, నాయకులకు సూచించారు. ఓట్ నమోదు కాకపోతే వ్యక్తిగతంగా ఓటర్ కే నష్టం కాబట్టి ఓటర్ లు కూడా తమ ఓటహక్కును నమోదు చేసుకోవాలనే ఆతృత, ఆసక్తి ఉండాలన్నారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదురోజుల్లోనే సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ పని మనది, మన సంగారెడ్డి కోసం పని చేస్తున్నామనే విషయాన్ని దృష్టి లో పెట్టుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనితా సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, నాయకులు కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ గౌడ్, రఘు గౌడ్, జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




దేవరకొండ శాసనసభ్యులు గౌ॥ శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి ఆశీస్సులతో నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

జై కాంగ్రెస్ ?

జై జై బాలు నాయక్ గారు

## ఈశ్వరమ్మ యాదవ్‌కు. బహిరంగ క్షమాపణ చెప్పాలి, లేదంటే ఉద్యమం తప్పదు: భారత యాదవ సమితి

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌ను ఉద్దేశించి చేసినట్లు జక్కిడి శివ చరణ్ రెడ్డి,వ్యాఖ్యల వ్యవహారాన్ని భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. మహిళా గౌరవాన్ని, యాదవ సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా అవి పూర్తిగా ఖండనీయమని పేర్కొన్నారు. డోర్నకల్ పట్టణంలో యాదవ్ నగర్ ఈ రోజు మీడియా సమావేశంలో భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పచ్చిపాల మల్లేశం, కొత్త వీరన్న, సంకినాల వెంకన్న, దాసరి నాగేశ్వరరావు, రామ్ చరణ్ యాదవ్, సాయి యాదవ్ సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రచారంలో ఉన్న ఆడియోపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌కు, యాదవ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయ భేదాలు ఉన్నా మహిళలను, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని స్పష్టం చేశారు. బాధ్యులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలు, బీసీ సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని భారత యాదవ సమితి నాయకులు హెచ్చరించారు. యాదవ సమాజం గౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా సహించబోమని వారు స్పష్టం చేశారు.



## రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ నివాసం కి తేనేటివిందు లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు

**బీసీ ల అభివృద్ధికి కృషి చేస్తా విలేకరుల సమావేశంలో వి. హెచ్**

**ఎడవల్లి దంపతులు వి. హెచ్ నీ ఘనంగా సన్మానించారు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ నివాసం కి తేనేటివిందు కు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు వి.హనుమంతరావు, ఇట్టి కార్యక్రమములో ఏర్పాట్ చేసిన విలేకరుల సమావేశంలో వి. హెచ్ మాట్లాడుతూ బి.సి సంక్షేమం అభివృద్ధి కి కృషి చేస్తానని ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కి కలిసి ప్రస్తావిస్తానని,కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసింది అందరం కూడా కలసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ కోసం ఎడవల్లి కృష్ణ కొత్తగూడెం నియోజకవర్గంలో ముందుకు తీసుకొని





వెళ్లడం చాలా కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు,అనంతరం ఎడవల్లి దంపతులు వి. హెచ్ నీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమములో ×చీఖజ రాష్ట్ర నాయకులు కొత్త సీతారాములు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,జిల్లా నాయకులు రాయల శాంతయ్య,×చీఖజ జిల్లా అధ్యక్షులు జేలీలు, ఓబీసీ మాజీ జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,ఓబీసీ సెల్ చారి,×చీఖజ 327 మజీద్, ఆరుద్ర సత్యనారాయణ,వెలిశాల రమేష్,మలోత్ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్,,,,బి. సి సెల్ నాయకులు,ఓబీసీ ఉపాధ్యక్షులు జమ్ముల రాజశేఖర్, బోద రాంబాబు,సుంకర రంగారావు,కృష్ణ రావు,బోసు బాబు,మల్లేష్ నాయుడు,డిష్ నాయుడు,నరహరి వెంకన్న,రామదాసు,పుల్లారావు,పత్తిపాటి శ్రీను,కృష్ణ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కొండ దంపతుల ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ గారి సూచనలతో, 5.30 గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు ఓటర్లు 12 వ డివిజన్ ఏరియాలో ంఱతీ అప్లికేషన్ ఫారాలు నింపుతున్న 12 డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ నేత 12 డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చిలుక శ్రీధర్ నేత బి ఎల్ ఓ , స్పందన గోవింద్ భాస్కర్ , స్నేహ నగర్ వీవర్స్ కాలనీలో గోలి మురళి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎస్ ఐ ఆర్ అప్లికేషన్ ఫారాలు నింపడం ఓటర్ల సందేహాలకు పరిష్కారం చూపిస్తూ అవగాహన కల్పించడం జరిగింది



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక






# తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం.


# శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు

ఇండియా నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ అత్యంత వరస్ట్ నోట్ తో స్టార్ట్ అయింది. అతని లీడర్‌షిప్ లో ఆడిన ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ చేతిలో ఓడిపోయింది. అది ఏదో ఒక మ్యాచ్ లో జరిగిన పొరపాటు అనుకుంటే, రెండో మ్యాచ్ లోనూ ఐర్లాండ్ ఒక్క రన్ తేడాతో ఇండియాను ఓడించి అయ్యర్ సేనను 2-0 తో క్లీన్ స్వీప్ చేసి హిస్టారికల్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఫస్ట్ టీ20 మ్యాచ్ వర్షం వల్ల కంప్లీట్‌గా వాషౌట్ అయింది. శనివారం జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లోనైనా ఫస్ట్ విక్టరీ కొట్టాలని అయ్యర్ చూసినప్పటికీ ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఇండియాను దారుణంగా దెబ్బకొట్టింది. ఈ ఓటమితో అయ్యర్ పేరిట ఒక అన్‌వాంటెడ్ వరస్ట్ రికార్డ్ నమోదైంది. ఇండియా తరఫున మూడు కంప్లీట్ మ్యాచులకు కెప్టెన్సీ చేసి ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లోనూ విక్టరీ సాధించలేకపోయిన ఫస్ట్ ఇండియన్ కెప్టెన్ గా అయ్యర్ హిస్టరీ క్రియేట్ చేశాడు. ఈ మ్యాచ్ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ మచ్-హైప్డ్ ఇంటర్నేషనల్ డెబ్యూతో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయింది. కానీ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన వరస్ట్ బౌలింగ్ తో పండగ వాతావరణాన్ని కంప్లీట్‌గా పాడుచేశాడు. మ్యాచ్ లో బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ లో ఏకంగా 29 రన్స్ సమర్పించుకుని మ్యాచ్ ను ఇంగ్లాండ్ చేతుల్లో పెట్టాడు. ఆ ఓవర్ ఫస్ట్ రెండు బంతులనూ బిష్ణోయ్ నో బాల్స్ వేసి భారీ బ్లండర్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమికి పగ తీర్చుకోవాలని చూస్తున్న ఇంగ్లాండ్ 22 ఏళ్ల యంగ్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 76 నాటౌట్) ఈ లక్కీ ఛాన్స్ ను పక్కాగా యూజ్ చేసుకుని మూడు భారీ సిక్సర్లు బాదాడు. దీంతో 191 రన్స్ ఛేజింగ్‌ను ఇంగ్లాండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే చాలా ఈజీగా ఫినిష్ చేసి సిరీస్ లో 1-0 లీడ్ సాధించింది. నిజానికి ఇంగ్లాండ్ ఛేజింగ్ చాలా దారుణంగా స్టార్ట్ అయింది. ఇండియా స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ లను అవుట్ చేసి ఇండియాకు అదిరిపోయే బ్రేక్ త్రూ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 15 బంతుల్లోనే 3 సిక్సర్లు, 2 ఫోర్లతో 39 రన్స్ చేసి అర్ష్‌దీప్ సింగ్ ఓవర్ లోనే 27 రన్స్ పిండుకుని కౌంటర్ అటాక్ స్టార్ట్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్ లో బ్రూక్ లెగ్ సైడ్ లో ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయినప్పటికీ, అప్పటికే అతను ఇంగ్లాండ్ విక్టరీకి కావలసిన సాలిడ్ ఫౌండేషన్ (పునాది) సెట్ చేశాడు. ఆ తర్వాత బెథెల్ తో జాయిన్ అయిన టామ్ బాంటన్ (32 బంతుల్లో 39 రన్స్) ఫోర్త్ వికెట్ కు ఏకంగా 67 రన్స్ క్రూషియల్ పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశారు. ఈ ఇద్దరూ ఇండియన్ స్పిన్నర్లను చాలా ఈజీగా హ్యాండిల్ చేశారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లతో పోలిస్తే ఇండియా మెయిన్ స్పిన్నర్లు రవి బిష్ణోయ్ (4 ఓవర్లలో 0/60), వరుణ్ చక్రవర్తి (4 ఓవర్లలో 1/37) లు పిచ్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాబట్టలేకపోయారు. ఇంగ్లీష్ స్పిన్నర్లు బాల్ ను గాల్లో స్లోగా వేసి వికెట్లు తీస్తే, మనవాళ్లు మాత్రం ధారాళంగా రన్స్ సమర్పించుకున్నారు. ఇండియా బౌలింగ్ లో కేవలం అక్షర్ పటేల్ (4 ఓవర్లలో 1/19) ఒక్కడే ఎకనామికల్ గా బౌలింగ్ చేసి వన్ మ్యాన్ షో చూపించినా లాభం లేకపోయింది. ఇక మంగళవారం జరిగే మూడో టీ20లోనైనా గెలిచి, సిరీస్ సమం చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. లేకపోతే సిరీస్ గెలిచే అవకాశం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక






# లెనిన్ టీమ్‌కు సమంత విషెస్

అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు రావడంతో సినీ పరిశ్రమ నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ సమంత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినిమా విడుదల రోజునే 'లెనిన్' ట్రైలర్‌ను షేర్ చేస్తూ చిత్ర బృందానికి ఆమె బెస్ట్ విషెస్ తెలియజేయడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత తన పోస్ట్‌లో.. ఇప్పటికే బ్లాక్‌బస్టర్ వైబ్స్ కనిపిస్తున్నాయి. మొత్తం టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపింది. ముఖ్యంగా అఖిల్‌కు కూడా విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె చేసిన ఈ పోస్ట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇటీవల సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమా గురించి 'లెనిన్' ప్రమోషన్స్‌లో అఖిల్ కూడా సానుకూలంగా స్పందించారు. షూటింగ్ పనుల్లో బిజీగా ఉండటంతో ఇంకా సినిమా చూడలేదని చెబుతూ, లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో యాక్షన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం తనకు నచ్చిందని, సమంతకు మంచి విజయం దక్కడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అఖిల్ సినిమాకు సమంత కూడా అదే తరహాలో శుభాకాంక్షలు తెలియజేయడంతో ఇద్దరి మధ్య ఉన్న పరస్పర గౌరవం మరోసారి హైలైట్ అయింది.



# కొత్త కథనంతో వచ్చిన లెనిన్

టైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మానాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ(ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్(ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్పడింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణస్నేహితుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ. పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్థం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్య, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గతమవుతాయి. ఈర్ష్య, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాథగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడతాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ స్టబెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తులు మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్థం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్థం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు. ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు.



# రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం

టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434